## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసిన దగ్గుల నాగిరెడ్డి, లచ్చిరెడ్డి లు





తల్లాడ/పిబ్రవరి3(జర్నలిస్టు వార్త): తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, నీలాద్రి ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి, వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పగడా లచ్చిరెడ్డి లు సోమవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో బంధుత్వం ఉండటంతో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు వెల్లడించారు.

## 10న నులిపురుగుల నివారణ దినోత్సవం




తల్లాడ/పిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త): తల్లాడ తహశీల్దార్ కార్యాలయం లో నులిపురుగుల నివారణ దినోత్సవం మండల స్థాయి అధికారులతో టాస్క్ ఫోర్స్ అధికారులతో సమావేశం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసులో పిల్లలందరికీ అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు లో అంగనవాడి కేంద్రాలలో నులిపురుగుల మాత్రలను మింగించే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాని విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ యొక్క పిల్లలను ఫిబ్రవరి 10వ తేదీన తప్పకుండా పాఠశాలలకు పంపించి, నులిపురుగులు మాత్రలను మింగే విధంగా చూడలన్నారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ఐ రత్న మనోహర్, మండల అభివృద్ధి అధికారి , చంద్రమౌళి , ఐ సి డి ఎస్ ఏ సి డి పి ఓ, సెర్ప్ ఏపీ ఏమో, ఎంపీడీవో ఆఫీస్ సూపర్నెంట్ వాణిశ్రీ ,సిహెచ్ఓ భాస్కర్ హెల్త్ సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు సంవత్సరాల పాపకు ఆర్థిక సహాయం

### -పాస్టర్ కోట విజయపాల్, ప్రొఫెసర్ ఉద్దగిరి హర్షవర్ధన్



సత్తుపల్లి/ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త): హృదయ వ్యాధితో బాధపడుతున్న నాలుగు సంవత్సరాల పాపకు పాస్టర్ కోట విజయపాల్, ప్రొఫెసర్ ఉద్దగిరి హర్షవర్ధన్యువ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పాస్టర్ కోట విజయపాల్, ప్రొఫెసర్ ఉదయగిరి హర్షవర్ధన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా యువ సేవ సమితి చేస్తున్న సేవలు అనేకమంది యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. చలికాలంలో ఉంటున్న యాచుకులకు దుప్పట్లు, ఆరోగ్యంతో బాధపడుతున్న పెద కుటుంబం వారికి ఆర్థిక సహాయం, అనేక కార్యక్రమాలు చేయటానికి వీళ్ళని ప్రోత్సహిస్తున్న దాతలైన వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.నాలుగు సంవత్సరాల పాప ఆపరేషన్ చేపించడానికి హర్షవర్ధన్ యువసేవ సమితి సభ్యులను సంప్రదించగా వారు దాతల సహకారంతో 13,023 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామాని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువసేవ సమితి సభ్యులు ఆఫ్రీద్,అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వంపై నల్ల బ్యాడ్జీలతో కాంగ్రెస్ నేతల నిరసన



పర్వతగిరి/ఫిబ్రవరి 3(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ విడుదలపై సోమవారం కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు ఆధ్వర్యంలో ఏఐసిసి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఏమీ లేకుండా పోయిందని విచారం వ్యక్తం చేశారు. బిజెపి పార్టీకి చెందిన అగ్ర నేతలు తెలంగాణ రాష్ట్రంపై వివక్షత చోపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో ఆదిలాబాద్ జిల్లాపై వివక్ష

**-కేంద్ర బడ్జెట్ ని సవరించాల్సిందే**
**-నిధులు రాబట్టడంలో ఆదిలాబాద్ బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలు విఫలం**
**-గ్రామాల్లో బిజెపి నాయకులను ప్రశ్నించండి-కాంగ్రెస్ పార్టీ పిలుపు**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి**



బోథ్ /ఫిబ్రవరి3 (జర్నలిస్ట్ వార్త): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, అంతకంటే ఎక్కువ అదిలాబాద్ జిల్లా వివక్షకు గురైనట్టు తాము భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు.సోమవారం
కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిధులు అందకపోవడానికి నిరసిస్తూ బోథ్ బస్టాండ్ దగ్గర భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నల్ల బ్యాడ్జీలు ధరించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పసుల చంటి మాట్లాడుతూ దాదాపు 45 రోజుల ముందు నుండి బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలకు వివిధ రూపాల ద్వారా ప్రజలు తమ యొక్క విజ్ఞప్తులు ఇచ్చిన, వాటన్నిటినీ పెడచెవిన పెట్టి కేవలం కాల కాలయాపన చేస్తున్నట్టు ఈ జిల్లా ప్రజలు భావిస్తున్నారని, ఇప్పటికైనా ఆదిలాబాద్ జిల్లాకి న్యాయంగా రావలసిన సీసీఐ పునరుద్ధరణ కోసం నిధులు, ఆర్మూర్-ఆదిలాబాద్ రైల్వే లైన్ కి నిధులు, ఆదిలాబాద్ ఎయిర్పోర్టు కి నిధులు, హైదరాబాద్ నాగపూర్ పారిశ్రామిక కారిడారికి నిధులు అనుమతులు తీసుకురావడంలో విఫలం అయ్యారని, ఏజెన్సీ ఏరియాలో, పర్వత ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల నిర్వహణకి కూడా నిధులు కేటాయించకపోవడం నిజంగా ఆదిలాబాద్ జిల్లా పై వివక్షచూపడమే అవుతుందని పేర్కొన్నారు. వలసల నివారణకు, వేసవికాలంలో ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి మోడీ సర్కార్ ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం నిధులను తగ్గిస్తూ వస్తుందని దీనివల్ల గ్రామీణ పేదలు నష్టపోతారని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడానికే ఆదాయపరిమితి పన్ను 12 లక్షల వరకు పెంచారని, ప్రభుత్వ విద్యా రంగంపై, గిరిజన అభివృద్ధికి ఈ బడ్జెట్ లో ఎటువంటి ప్రత్యేక నిధులు ఇవ్వలేదని తెలిపారు.ఇకనైనా ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్ సభ్యుడితోపాటు, శాసనసభ్యులు,కేంద్ర బడ్జెట్ ను సవరించాలని, ఆదిలాబాద్ జిల్లాకు నిధులు కేటాయించాలని ఒత్తిడి పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోర్ల రాజు, బోథ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్,యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు అరుణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి చాట్ల ఉమేష్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, రాజశేఖర్, గడ్డల నారాయణ, షేక్ ఆబుద్, షేక్ షాకీర్, ఉమేష్ జాదవ్, గూడూరు వంశీ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మల్లికాంబ మనోవికాస కేంద్రంలో యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



రాయపర్తి/ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త):పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం జగన్నాథపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని మల్లికాంబ మనోవికాస బాలల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం మనోవికాస పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సతూ్తరి నాగరాజు,గుగులోత్ మంగులాల్,కందుకూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మారెమ్మ గుడి పున:నిర్మాణ పనులు ప్రారంభించిన బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి/ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త)బీమండలంలోని మైలారం గ్రామం లో గ్రామస్థుల అభ్యర్థన మేరకు బిల్లా సంజీవ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు సుధీర్ రెడ్డి గతంలో మారేమ్మ గుడి నిర్మించి గ్రామానికి అంకితం చేశారు.సోమవారం అదే గుడి పున:నిర్మాణ పనులను బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్బంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి గుడి నిర్మించి ఇవ్వడం నా పూర్వజన్మ సుకృతం గా బావిస్తున్నా అన్నారు. మండలం లో ఎక్కడ గుడులు నిర్మించినా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.మారెమ్మ గుడి పున:నిర్మాణ పనులు చేపట్టడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పోలీసుల అదుపులో మట్టి టిప్పర్ లు

కల్లూరు /ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త): కల్లూరు మండలం లో ఎటువంటి పర్మిషన్ లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్ లారీ ని స్థానిక పోలీస్ లు అదపులోకి తీసుకున్నట్లు కల్లూరు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ AP-16-TP-2223 నెంబర్ గల టిప్పర్ ఎలాంటి పర్మిషన్ లేకుండా మట్టితరలిస్తుండగా పట్టుకొని మైనింగ్ డిపార్ట్మెంట్ వారికి అప్పగించడమైనది కల్లూరు పోలీస్ లు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు



రాయపర్తి/ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామీడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలసి పాల్గొని కట్ చేశారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు నోట్బుక్స్, పెన్నులు, పరీక్ష ప్యాడ్లు అందజేశారు.అనంతరం మండలంలోని జింకురాం తండా గ్రామంలోని మహిళలకు దుపట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,వార్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ కృష్ణమాచార్యులు,మాచర్ల ప్రభాకర్,రెంటాల గోవర్దన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు,పెండ్లి మహేందర్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, ఏసీరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఎండీ ఉస్మాన్, గుగులోత్ శ్రీనివాస్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే మాటలు మనుకోవాలి

### -బి ఆర్ యస్ నాయకులు అరస్ట్ స్పందించినా మాజీ ఎమ్మెల్యే



వేంసూరు/ఫిబ్రవరి3(జర్నలిస్ట్ వార్త):బి ఆర్ యస్ నాయకులు అరస్ట్ పై మాజీ ఎమ్మెల్యే స్పందించారు. సోమవారం వారు మాట్లాడుతూ వేంసూరు లో ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లు ఎమ్మెల్యే గా ఉన్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయలేదన్నారు.సవాల్ విసిరి బిఅర్ఎస్ నాయకులను తెల్లవారుజామున అరెస్ట్ చేయటం కరెక్ట్ కాదన్నారు.తమ వద్ద ఉన్నవన్నీ చెపితే తట్టుకోలేరని, ప్రతిపక్షం తరుపున గొంతు ఎత్తుతాంమని తెలిపారు. క్యాబినెట్ మినిస్టర్ తుమ్మల సైతం గతం లో అధికారిక సభలో సత్తుపల్లి కల్చర్ ఇలాంటి కాదని,కోడి పందేలు పెట్టవద్దని హెచ్చరించారు. గంగారం లో కోడి పందేల లో పట్టుబడ్డ వారు, హైద్రాబాద్ లో గంజాయిలో పట్టుబడ్డ వారెవరో అందరికీ తెలుసన్నారు. బిఅర్ఎస్ నేతల అరెస్ట్ తో మిస్ ఫైర్ అయిందని గ్రహించిన పోలీస్ లు డ్రామా ఆడుతూ కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేశారు.తామేప్పుడు భౌతిక దాడులకు పాల్పడలేదు.. ప్రజాస్వామ్య బద్దంగానే పోరాటాలు, విమర్శలు ఉంటాయన్నారు. సవాల్ విసిరి మమ్మల్ని అరెస్ట్ చేయించటం కరెక్ట్ కాదని,అరెస్ట్ చేయమన్న నాయకత్వమే పోలీస్ వారిని ప్రశ్నించటం ఏంటో పోలీస్ వారే అర్థం చేసుకోవాలన్నారు.గ్రామ సభలను ప్రజలే అడ్డుకున్నారు.ఫ్లెక్సీ ల ద్వారా ఎదిగిన నాయకులం కాదు అని సండ్ర ఏద్దేవా చేసారు.

